# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 38 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 04 ఫిబ్రవరి 2026


## 3వ వార్డులో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం




## పదో తరగతి పరీక్షలు అంటే భయపడొద్దు




## మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న మిగతా2లో...

## తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్



- 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానం
- దేశ వ్యాప్తంగా మొత్తం 1,075 మంది మృతి



**హైదరాబాద్,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** టైఫాయిడ్ మరణాల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉండటం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. దేశంలో టైఫాయిడ్‌తో ప్రాణాలు విడిచే ప్రతీ ఐదుగురిలో ఒకరు తెలంగాణకు చెందిన వారు అని ఆ నివేదిక వెల్లడించింది. 2023లో దేశంలో మొత్తం 1,075 మంది టైఫాయిడ్ కారణంగా చనిపోగా.. అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే నమోదయ్యాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదు అవుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు మిగతా2లో...

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

- మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు
- ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది
- అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయి నట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గి నట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో మిగతా2లో...

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్



- ఉచితాలను ప్రకటించడానికి కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్న ట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో మిగతా2లో...

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

- రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి
- యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి




## దేశ గోప్యతను అడ్డుకోలేరు

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై మిగతా2లో...

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ
- ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చా రంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మిగతా2లో...

## అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి




## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

- వివిధ రంగాలకు కేటాయింపులపై ప్రణాళికలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026 -27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సి.ఎస్ మిగతా2లో...

## మేడారం జాతర విజయవంతం

- ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం
- ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా
- జాతర పూర్తి మీడియాతో
- ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క



# మన సహనమే విజయానికి బాట

(మొదటి పేజీ తరువాయి)

భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నా మన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యం లో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించా ల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

# తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబుతోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. 2023కు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ రిపోర్ట్ ప్రకారం.. మన దేశంలో టైఫాయిడ్, పారాటైఫాయిడ్ కారణంగా మొత్తం 1,075 మరణాలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక భారతదేశంలోనే రెండో అత్యధికంగా 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఇక 377 మరణాలతో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అయితే దేశంలోని జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.5 శాతం మాత్రమే కాగా.. టైఫాయిడ్ సంబంధిత మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది.మూడో స్థానంలో 118 మరణాలతో పంజాబ్.. 36 మరణాలతో ఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచాయి. సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా కారణంగా టైఫాయిడ్ సోకుతుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. అపరిశుభ్రమైన నీరు.. పైపులైన్లు వేసేటపుడు, మరమ్మతుల సమయంలో అందులో మురుగునీరు కలిస్తే.. వాటిని తాగడం వల్ల ఈ టైఫాయిడ్ విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. పరిశుభ్రత లేకుండా తయారు చేసే స్ట్రీట్ ఫుడ్, దాని తయారీలో ఉపయోగించే కలుషితమైన నీటిని వాడటం వల్ల.. ఎక్కువగా ఈ టైఫాయిడ్ బారిన పడుతున్నారు. నగరాల్లో నాలాలు, రోడ్లపై మురుగునీరు పొర్లడం, మురికివాడల్లో వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా అతి వేగంగా వ్యాప్తి చెందుతుంది.అయితే టైఫాయిడ్ సోకిన చాలామంది.. దాన్ని ఒక సాధారణ జ్వరం అని భావించి నిర్లక్ష్యం చేస్తారు. మరికొందరు సొంతంగా మెడిసిన్ వేసుకుని తగ్గించుకుందామనే ప్రయత్నం చేస్తారు. కానీ ఇలాంటి నిర్ణయాల వల్లే వారి పరిస్థితి విషమించి ప్రాణాల మీదికి తెస్తోందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోకపోతే.. ఈ టైఫాయిడ్ వల్ల పేగులకు రంధ్రాలు పడటం, రక్తంలో ఇన్ఫెక్షన్ రావడం, అవయవాలు చెడిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సరైన సమయంలో సరైన మెడిసిన్ వాడకపోవడం, సాధారణ యాంటీబయాటిక్స్ పని చేయకపోవడం టైఫాయిడ్ రోగులకు మరో పెద్ద సవాలుగా మారిందని డాక్టర్లు తెలిపారు. నిపుణుల సూచించిన వివరాల ప్రకారం.. నీటిని కాచి చల్లార్చి తాగడం.. వేడి వేడి ఆహారాన్ని తినడం, జ్వరం వచ్చిన తర్వాత డాక్టర్‌ను సంప్రదించి సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల మరణాలను అరికట్టవచ్చని చెబుతున్నారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి అక్కడ పారిశుద్ధ్య చర్యలను పూర్తిగా చేపట్టాలని సూచిస్తున్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే..2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది.

# మేడారం జాతర విజయవంతం

**హైదరాబాద్,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు.

గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు.

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

(మొదటి పేజీ తరువాయి)

కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్–అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్–అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

# సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

# బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణా రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక బద్దంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సి.ఎస్.ఎస్ క్రింద ఐదు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతి పాదించిందని, దీనిలో భాగంగా 15 శాతం జనాభా ఉన్న తెలంగాణాకు కనీసం రూ. 25 వేలకోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేసారు. ఈ కేంద్ర బడ్జెట్ లో ఫార్మా, రంగ అభివృద్ధి, సెమి కండక్టర్ తయారీ, వ్యవసాయ రంగంలో పలు అంశాల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చారని, ఈదిశగా తగు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. ఖమ్మం, వరంగల్ కరీంనగర్ జిల్లాను కలుపుతూ టెంపుల్ కారిడార్ అభివృద్ధికి అవకాశం అందని, దీనిలో భాగంగా వరంగల్ లో మామునూరు ఎయిర్ పోర్ట్ కూడా వస్తున్నందున ఈ జిల్లాల్లో టూరిజం, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధి కి గణనీయమైన అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి మరో పది వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని ఈ విషయంలో సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. 16 ఆర్థిక కమిషన్ లోభాగంగా 2011 జనాభా ప్రాతిపదికపై నిధుల మంజూరు ఉంటుందని, దీనితో పాటు డెమోగ్రాఫిక్ ఏరియా, పథకాల అమలు సామర్థ్యం, నిధుల వినియోగం లాంటి ప్రాతిపదికలపై కూడా నిధుల కేటాయింపు ఉంటుందని వివరించారు. ప్రధానంగా అభివృద్ధి ఆధారిత ఇండికేటర్ల ప్రాతిపదిక ప్రకారం నిధుల కేటాయింపుకు ప్రాధాన్య నిచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ. ఆనంద్, వికాస్ రాజ్, సంజయ్ కుమార్, జయేష్ రంజన్, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, తదితరులు, పాల్గొన్నారు.

# అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి

**కరీంనగర్,ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు కష్టపడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.'నేను కేసీఆర్‌ని గజగజ వణికించా. నా తలకాయను కేసీఆర్.. ఆరు ముక్కలు చేస్తానని గతంలో అన్నారు. ఆయన సంగతి తేల్చేందుకు ఫామ్‌హౌస్‌కు వస్తానని చెప్పా. ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్‌ను బజార్‌కు లాక్కొచ్చా. కేసీఆర్ మెడలు వంచింది నేనే. నేను ఎవరికీ భయపడను. గడీల నుంచి కేసీఆర్‌ను నేనే బయటకు తీసుకువచ్చా' అని బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు.

# టీఎస్‌కేసీ & ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో కాకతీయ ప్రభుత్వ కళాశాలలో పైథాన్ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమం ఘన ప్రారంభం..







**హనుమకొండ: ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల (ఆటోనమస్), హనుమకొండలోని టీ-ఎస్-కే-సీ & ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సహకారంతో నిర్వహిస్తున్న "ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్స్ ఇన్ పైథాన్" మూడు రోజుల స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్‌లో పైథాన్ స్కిల్స్ కలిగిన అభ్యర్థులకు విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, కార్యక్రమంలో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేయాలని సూచించారు. అలాగే ఉద్యోగ అవకాశాలు పొందాలంటే ఇండస్ట్రీకి అవసరమైన స్కిల్స్ ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీ-ఎస్-కే-సీ కోఆర్డినేటర్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ఎ. అనిల్ కుమార్ మాట్లాడుతూ, పైథాన్ ప్రస్తుతం అత్యంత డిమాండ్ ఉన్న ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లలో ఒకటిగా మారిందని అన్నారు. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ-ఐ), డేటా సైన్స్, ఆటోమేషన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ వంటి అనేక రంగాల్లో విస్తృతంగా ఉపయోగించబడుతోందని తెలిపారు. పైథాన్ నేర్చుకోవడం ఇప్పుడు ఆప్షనల్ కాదు, కెరీర్ నెసెసిటీగా మారిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రెనింగ్ మరియు ఇండస్ట్రీ-ఓరియెంటెడ్ స్కిల్స్ అందించడమే లక్ష్యంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రారంభంలో ఐ-క్యూ-ఏ-సీ కోఆర్డినేటర్ డా. శ్రీనాథ్, టాస్క్ ట్రైనర్ శ్రీ జాఫర్, డా. శ్రీకాంత్, డా. నరహరి, డా. జి.కె. కుమార్, సాగర్, డా. డి. వెంకన్న, డా. జె. చిన్న, డా. నవీన్, డా. వందనా, బాలు, ఇతర ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో వడ్ల డబ్బులు జమ... బోనస్ కోసం రైతుల ఎదురుచూపు!

**ములుగు జిల్లా, ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎటూర్‌నాగారం మండలంలో ఇటీవల వడ్లకు సంబంధించిన డబ్బులు కొందరు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. అయితే ఇప్పటికీ బోనస్ డబ్బులు రాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన, ఎదురుచూపులతో ఉన్నారు. ఈ ఏడాది వర్షాకాలంలో దిగుబడి తక్కువగా రావడం, పెట్టుబడి ఖర్చులు పెరగడం వల్ల రైతులు ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వడ్ల బోనస్ రూపంలో వచ్చే డబ్బులు కనీసం పెట్టుబడికి సహాయపడతాయి అని రైతులు ఆశిస్తున్నారు. కానీ బోనస్ ఆలస్యం కావడంతో రైతుల్లో నిరాశ పెరుగుతోంది. "డబ్బులు పడ్డాయా?" అంటూ రైతుల మధ్య చర్చలుడ బాధలుమండలంలో కొందరి ఖాతాల్లో డబ్బులు పడగా, మరికొందరికి ఇంకా పడకపోవడంతో రైతుల మధ్య పోలికలు మొదలయ్యాయి. ఒక రైతుకు డబ్బులు పడితేడ ఆ విషయం ఇంకో రైతు వినడం వల్ల "నాకు ఎందుకు పడలేదో?" అన్న బాధ మరింతగా పెరుగుతోంది. బోనస్ కోసం ఎదురుచూపుడ ఫోన్‌పేలో చెక్, బ్యాంకుల చుట్టూ తిరుగులురైతుల పరిస్థితి రోజురోజుకీ మరింత కష్టంగా మారుతోంది. ఫోన్‌పే/గూగుల్‌పే ఉన్న రైతులు పదేపదే ఓపెన్ చేసి ఖాతా చెక్ చేస్తున్నారుఫోన్‌పే లేని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బ్యాలెన్స్ తెలుసుకుంటున్నారుప్రతి రోజు "ఈ రోజు పడుతుందేమో" అని ఆశతో ఎదురు చూస్తున్నారు ఇలా రైతులు మానసికంగా కూడా తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఒక్కో రైతుకు 20 వేల నుంచి 50 వేల వరకు బోనస్ రావాల్సి ఉందిరైతుల మాటల ప్రకారం ఈ ఏడాది ఒక్కో రైతుకు సుమారుగా రూ.20,000 నుంచి రూ.50,000 వరకు బోనస్ రావాల్సి ఉంది. అంత డబ్బు వస్తే అప్పులు తీర్చుకోవడానికి, విత్తనాలు-ఎరువులు కొనడానికి, తదుపరి పంటకు పెట్టుబడిగా ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారు. "బోనస్ లేకుండా ఎలా?" అంటూ రైతుల ఆవేదనఇప్పటికే దిగుబడి తగ్గడంతో రైతుల ఆదాయం పడిపోయింది. ఇప్పుడు బోనస్ కూడా ఆలస్యం కావడంతో "ఇంకెంతకాలం ఎదురు చూడాలి?" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ఎటూర్‌నాగారం మండల రైతులు బోనస్ విడుదల విషయంలో సంబంధిత అధికారులు త్వరగా స్పందించి, మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా బోనస్ డబ్బులు వెంటనే జమ చేయాలని కోరుతున్నారు.



# ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు సంతోషకరమైన గృహప్రవేశం స్వప్నసాగర్ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు

- **ముఖ్య అతిథి: డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు**



**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ గృహ పథకం కింద గృహాలు అందుకున్న లబ్ధిదారులు స్వప్నసాగర్ దంపతులు మంగళవారం వారి కొత్త ఇంటికి గృహప్రవేశం నిర్వహించారు. తోట గోవిందమ్మ రామారావు దంపతులు నూతన గృహ ప్రవేశానికి ఏర్పాటుచేసిన రిబ్బను స్వప్నసాగర్ దంపతులతో కలిసి కట్ చేసి, వారిని కుటుంబ సభ్యులుగా స్వీకరించి, పుట్టింటి సాంప్రదాయం ప్రకారం నూతన వస్త్రాలు, నగదు కానుకలు అందించి ఆశీర్వదించారు. తదనంతరం స్వప్నసాగర్ దంపతులు తల్లిదండ్రుల సమక్షంలో తోట గోవిందమ్మ రామారావు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ తోట గోవిందమ్మ రామారావు "ప్రతి పేద కుటుంబం కలిగిన చిన్న ఇంటి కల సాధించాలి. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ ఇళ్ల ద్వారా అనేక పేద కుటుంబాలు తమ స్వంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నాయి. అయితే కొంతమందికి మాత్రమే ఈ అవకాశం దక్కింది. మిగిలిన లబ్ధిదారులు కూడా అందరికీ అందే విధంగా ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకోవాలి" అని అభ్యర్థించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో డివిజన్ మాజీ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, యువ నాయకుడు తోట రమేష్, మైనారిటీ నాయకులు బాబా, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, వేల్పుల శీను, చింటూ, రియాజ్ నిరంజన్, కునుపురి మహేష్, మధు, రవీందర్, లింగా రెడ్డి, ఆకుల సత్యం, రమణ, తోకల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ వార్డులో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం



- **ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న పంచగిరి సృజన**



**పరకాల, ఫిబ్రవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం 3వ వార్డులో బిఆర్ఎస్ ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, వార్డు సమస్యలపై నేరుగా స్పందిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి సృజన కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మంగళవారం పరకాల పట్టణంలోని పద్మశాలి వాడ, గడ్డం వాడ, ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ, కాలనీలోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో, ప్రజల ఆశీర్వాదం కోరుకుం టూ మీ ముందుకు వచ్చానని తెలిపారు. మీరు ఆశీర్వదిస్తే 3వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పంచగిరి సుధాకర్, ఆలేటి మహేందర్, వార్డు ఇంచార్జి రవీందర్, నాయకులువిష్ణు,అనిల్,ఉమర్, అశోక్‌లు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారంలో ట్రాక్టర్లపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు... లైసెన్స్ లేకపోతే కఠిన చర్యలు!



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం మండలంలో పోలీసులు ట్రాక్టర్లపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్లపై వెళ్తున్న ప్రతి ట్రాక్టర్‌ను ఆపి డ్రైవర్ వద్ద ఉన్న పత్రాలు, లైసెన్స్ వివరాలను పరిశీలించారు. తనిఖీల్లో కొంతమంది డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లు నడుపుతున్నట్లు గుర్తించడంతో వారిపై తగిన చర్యలు తీసుకున్నట్లు సమాచారం. లైసెన్స్ + వాహన పత్రాలు తప్పనిసరి పోలీసులు స్పష్టంగా హెచ్చరించారు ట్రాక్టర్ నడిపే డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరివాహనానికి సంబంధించిన పేపర్లు (=జ/ఇన్సూరెన్స్) దగ్గర ఉండాలిరోడ్డు మీద వెళ్తున్నప్పుడు నిబంధనలు పాటించాలిలైసెన్స్, పత్రాలు లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవుహెల్మెట్ ధరించాలని సూచనప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, అవసరమైన పత్రాలు వెంట తీసుకెళ్లాలని పోలీసులు సూచించారు. "రోడ్డు మీద నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి" అని తెలిపారు. ట్రాక్టర్లకు డెక్కులు అమర్చుకోవాలని హెచ్చరికఅలాగే ట్రాక్టర్లపై డెక్కులు అమర్చకుండా, ప్రమాదకరంగా ప్రయాణించడం వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా మండల పరిధిలో ట్రాక్టర్లపై ప్రయాణించే వారు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలుఈ తనిఖీలను ఎస్సై రాజ్‌కుమార్ తన పోలీస్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. రోడ్లపై వాహనాల తనిఖీలు కఠినంగా కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ 4వ వార్డ్‌లో దోమల నివారణ చర్యలు

- **ఆయిల్ బాల్స్, బ్లీచింగ్‌తో ప్రత్యేక కార్యక్రమం**





**ములుగు జిల్లా, ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల ఆరోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని దోమల నివారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, ఉప సర్పంచ్ పర్వతల ఎల్లయ్య సూచనలతో 4వ వార్డ్‌లో చేపట్టారు. వార్డ్ మెంబర్ ఏంపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహణ 4వ వార్డ్ మెంబర్ ఏంపల్లి రాజు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో వార్డ్‌లోని పలు ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టారు. నిల్వ నీటి ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్‌వార్డ్‌లో దోమలు ఎక్కువగా పెరిగే అవకాశం ఉన్న నిల్వ నీటి ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల లార్వా పెరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత చర్యలుఅలాగే సైడ్ కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు. డెంగ్యూ, మలేరియా నివారణకు ఉపయోగపడుతుందని గ్రామస్తుల అభిప్రాయంవర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా చేపట్టిన ఈ కార్యక్రమాలు డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ఎంతో ఉపయోగపడతాయని గ్రామస్తులు పేర్కొన్నారు. "ఆరోగ్యవంతమైన వార్డ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం" ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, ఈ సిబ్బంది, వార్డ్ మెంబర్ సమిష్టిగా మాట్లాడుతూ4వ వార్డ్‌ను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వార్డ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.

# పదో తరగతి పరీక్షలు అంటే భయపడొద్దు: సర్పంచ్ దిడ్డి మోహన్ రావు



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిడ్డి మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదో తరగతి పరీక్షలు అంటే విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని, ఇప్పటివరకు రాసిన పరీక్షల తరహాలోనే వార్షిక పరీక్ష కూడా ఉంటుందని తెలిపారు. అందుబాటులో ఉన్న సమయంలో అన్ని సబ్జెక్టులను ప్రిపేర్ కావాలని సూచించారు. DNR ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయపథం SSC స్టడీ మెటీరియల్ పంపిణీదపదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు DNRట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన "విజయపథం SSC స్టడీ మెటీరియల్" ను విద్యార్థులకు ఉచితంగా అందించారు.
ఈ మెటీరియల్‌ను రాష్ట్రస్థాయి విషయ నిపుణులు, రిసోర్స్ పర్సన్‌లతో రూపొందించారని, ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ పేర్కొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహా అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేసిన తుడి లచ్చన్న



**గంగాధర ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గ ర్శకుర్తి గ్రామంలో ప్రధాన కూడలి వద్ద తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణం అభివృద్ధి కొరకు చొప్పదండి నియోజకవర్గం సామాజికవేత్త తుడి లచ్చన్న 20వేల రూపాయలు రజక సంఘం సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా తుడి లచ్చన్న మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం రజాకార్లతో పోరాడిన వీరవనిత ధైర్యశాలి అని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉపసర్పంచ్ దాది లావణ్య హరీష్, మాజీ ఎంపీటీసీ తడిగొప్పుల రమేష్, రజక సంఘ అధ్యక్షులు లింగంపల్లి అనిల్, లక్ష్మణ్ అఖిల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## 5న ఉపాధ్యాయ సంఘాల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐజెసిటిఓ ఆల్ ఇండియా జాక్ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశంలోని ఉపాధ్యాయ సంఘాలు చేయనున్న ధర్నా వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఖమ్మంలోని పిఆర్‌టియు కార్యాలయంలో ఈ పోస్టర్‌ను ఏఐఎఫ్‌టిఓ జాతీయ ఉపాధ్యక్షులు చిత్తలూరు ప్రసాద్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, మాజీ అధ్యక్షులు వై వి, నాయకులు రాయల నరసింహారావు, తాళ్లూరు చంద్రశేఖర్, లింగం సతీష్, గుర్రం కేశవరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట్ ప్రెస్‌క్లబ్‌కు స్థలాన్ని కేటాయించాలి: మొహమ్మద్ సద్దాం హుస్సేన్



**అంబర్ పేట ఫిబ్రవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంబర్ పేట్ తిలక్ నగర్ చౌరస్తా పెట్రోల్ బంక్ వెనకాల గల శ్రీ రమణ కేంద్రం 150 గజాల స్థలాన్ని అంబర్ పేట్ ప్రెస్ క్లబ్ కు కేటాయించాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మొహమ్మద్ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో అంబర్ పేట్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ ఎన్నికల్లో అక్రిడేషన్ మరియు నాన్ అక్కడేషన్ జర్నలిస్టులు పోటీ చేయవచ్చని వారు తెలిపారు. అంబర్ పేట్ లో ప్రెస్ క్లబ్ లేక జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎంపీ వి హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ అంబర్ పేట్ ఇంచార్జ్ డాక్టర్ సి.రోహిన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ సంబంధించిన స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.

## తాటి ఈత కల్లులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు


- తాటి ఈత చెట్లు పెంచి గీతకార్మికులను ఆదుకోవాలి
- గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్



**గంగాధర ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఈరోజు రాష్ట్రంలో అన్ని గ్రామాలలో తాటి ఈత చెట్లు పెంచి గీతకార్మికులను ఆదుకోవాలని గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధానం సత్రం కొండగట్టు ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. తాటి ఈత కల్లులో ఎన్నో ఔషద గుణాలు బి, సి లు రకాల విటమిన్ లు,పొటాషియం, ప్రొటీన్లు ఉండి జీర్ణక్రియకు, గుండె రక్షణకు, క్యాన్సర్, మూత్రాశయంలో కిడ్నీలలో రాళ్ళు కరగడానికి, వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఇంకా ఎన్నో రకాలుగా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని డాక్టర్ లు, సైంటిస్ట్ లు చేసారని తెలిపారు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న తాటి ఈత కల్లుపై ప్రజలలో అవగాహన కల్పించి తాటి ఈత వనాలను పెంచి అధునాతన పద్ధతులతో తాటి ఈత చెట్లు ఎక్కి కల్లు తీయడానికి పరికరాలు ఏర్పాటు చేయాలని యువతకు పని కల్పించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని కెటాయించి తాటి ఈత చెట్లు ఉపాధి హామి పథకంలో చేర్చి వాటిని పెంచాలని కోరారు. ప్రజా ఆరోగ్యం కొరకు గీత వృత్తి అంతరించి పోకుండా కాపాడాలని తెలిపారు.

## మల్లాపూర్ గ్రామంలో జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలు స్నేహిత ప్రోగ్రాంలో భాగంగా...





**గంగాధర ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మల్లాపూర్ గ్రామం జడ్.పి.ఎచ్.ఎస్ పాఠశాలలో స్నేహిత ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఫోన్ వాడకూడదని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు వ్యసనం కాకూడవద్దని, అందరూ స్నేహితులుగా కలిసిమెలిసి ఉండాలని, మంచి పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని, చదువులో మంచిన రానించాలని విద్యార్థుల కు ఎలాని అవంచానియా సంఘటనలు జరిగినప్పుడు 1098 కు కాల్ చేయాలని వివరించడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ కవిత-మల్లేశం ,స్కూల్ హెచ్ ఎం నాగేశ్వర్ రావు , మెడికల్ ఆఫీసర్ శ్వేత ,పంచాయతీ సెక్రటరీ సాయి కుమార్ ,ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రేణుక ,పి.సి కీర్తన , అంగన్వాడీ టీచర్స్ కవిత, రమణ, ఏ ఎన్ ఎం శ్రీలత,ఆశ శారదా,స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు తెలుగు ప్రతిభా పాటవ పరీక్షలు

- 7న మండల స్థాయిలో, 13న జిల్లా స్థాయిలో పరీక్షలు నిర్వహణ



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా తెలుగు ఫోరం ఆధ్వర్యంలో రాబోయే 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మండల, జిల్లా స్థాయిలలో తెలుగు ప్రతిభాపాటవ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్షులు వై. దేవయ్య, ప్రధాన కార్యదర్శి జి డివిఎస్ రమణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల రిక్కా బజార్ నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండల స్థాయి పరీక్షను ఈనెల 7న ఆయా మండల కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.. మండలంలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపవల సిందిగా కోరారు. జిల్లా స్థాయి పరీక్ష ఈ నెల 13న ఖమ్మం రిక్కా బజార్ పాఠశాలలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల రిక్కాబజార్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం గౌరవాధ్యక్షులు వెంకటయ్య, సీతారామారావు, కోశాధికారి జె. నాగేశ్వరావు, షఫీ, రామానుజాచార్యులు, కోంద్రు బ్రహ్మం పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ముందుంటా: రాకేష్ గైక్వాడ్

- రాజకీయాలకతీతంగా సమన్వయంతో సమస్యల పరిష్కారం





**హైదరాబాద్ ఫిబ్రవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అక్క నాయకత్వంలో సోనూ భాయ్ (రాకేష్ గైక్వాడ్) హరి బౌలి డివిజన్‌లోని సమస్యల పై అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఒక వృద్ధుడికి పింఛన్ అందడం లేదని, మ్యాన్‌హోల్స్ సమస్య ఉందని, రోడ్లు గుంతలుగా ఉన్నాయని, ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. సమస్యలపై అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారం చేపడతామని ఈ సందర్భంగా రాకేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హర్ష ఆస్థాన,బి.రాజ్‌కుమార్,ఓంకార్ స్వామి,భాను,నిలయ్ భూషణ్ రాయ్,రష్మీ ఆస్థానా,సురేఖ సక్సేనా,మేఘన,నిఖిల్ అస్థానా,నితేష్ మాథుర్,ముస్కాన్,నితిన్,శ్రీకర్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సహకారం అందజేస్తాం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**గంగాధర ఫిబ్రవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్, లైబ్రరీ ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధి హామీ నిధులు రూ. 8 లక్షల తో నిర్మించిన టాయిలెట్లను ప్రారంభించారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం సహకారంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ విద్యార్థుల కోరిక మేరకు పాఠశాలలో డైనింగ్ హాల్, తరగతి గదుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మాలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని కొత్త పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటుకు సహకరించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, స్థానిక సర్పంచ్ దూలం కల్యాణ్, తాసిల్దార్ అంబటి రజిత, ఎండిఓ దామ్ రాము, మండల సర్పంచ్లు సంఘం అధ్యక్షుడు ముద్దం నగేష్,ఉప సర్పంచ్ తిరుపతి,సాగి అజయ్ రావు, దూలం శ్రీనివాస్, దూలం అంజయ్య,బుర్గు గంగన్న,మరియు నాయకులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ స్కూల్ పెగడపల్లి విద్యార్థుల చేనేత మొగ్గం సందర్శన







**పెద్దపల్లి ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూన్యూస్):** సన్‌షైన్ స్కూల్, పెగడపల్లి విద్యార్థులు శ్రీరాంపూర్‌లో చేనేత కార్మికులు గోలి రమణయ్య గారి ఆధ్వర్యంలో నడుస్తున్న చేనేత మొగ్గాన్ని విద్యా విహారయాత్రగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతిపనితో వస్త్రాలు ఎలా తయారు చేయబడుతాయో ప్రత్యక్షంగా చూశారు. హ్యాండ్లూమ్‌పై కార్మికులు ఎంతో నైపుణ్యంతో, శ్రమతో పనిచేసే విధానాన్ని వారు ఆసక్తిగా పరిశీలించారు.విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా సన్‌షైన్ స్కూల్, పెగడపల్లి పనిచేస్తూ, తరగతి గదుల్లో పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి ప్రాయోగిక, అనుభవాత్మక విద్యా కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇస్తోంది. ఇటువంటి విద్యా విహారయాత్రల ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం, సమాజంపై అవగాహన పెంపొందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడుతోంది. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు అక్కడ పనిచేసే చేనేత కార్మికులతో మాట్లాడి, వారి దైనందిన జీవితం, కష్టాలు మరియు శ్రమ గురించి తెలుసుకున్నారు.ఈ సందర్శన ద్వారా చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను, భారతదేశ సంప్రదాయ కళల విలువను విద్యార్థులు మరింతగా అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ విద్యార్థులతో మాట్లాడుతూ, చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ హ్యాండ్లూమ్ వస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలా చేయడం ద్వారా మన సంప్రదాయాలను కాపాడడంతో పాటు అనేక కుటుంబాల జీవనోపాధికి సహకరించినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ విద్యా పర్యటన విద్యార్థులకు జ్ఞానవంతంగా, ప్రేరణాత్మకంగా ఉండి వారి సర్వతోముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడింది. ఈ పర్యటనలో గోలి శ్రీకాంత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం





**అన్నమయ్య జిల్లా: పుంగనూరు ఫిబ్రవరి 3 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు తెలిపారు.ఎన్.సీ.సీ., ఎన్.ఎస్.ఎస్.,మానవత స్వచ్ఛంద సంస్థ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని 35 యూనిట్ల రక్తదానం చేశారన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, అత్యవసరంగా చికిత్స అందించేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఎన్నో సందర్భాల్లో డాక్టర్లు రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడ కలుగుతున్నారని ఆయన అన్నారు. విద్యార్థులు యువత రక్తదానం ఇచ్చేందుకు ఎల్లప్పుడూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# తీర్థాల మహాశివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు జాతర**

**పారిశుధ్యం, వైద్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని శాఖల సమన్వయం**

**ఖమ్మం, ప్రతినిధి । ఫిబ్రవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు మహాశివరాత్రి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించిన పనులు జాతర ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా సుమారు నాలుగు లక్షల మంది భక్తులు సంగమేశ్వర స్వామి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న కలెక్టర్, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్యం ప్రథమ ప్రాధాన్యంఆలయ ప్రాంగణం, జాతర పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన సంఖ్యలో పారిశుధ్య కార్మికులను నియమించాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పర్యవేక్షణ బాధ్యత వహించాలని తెలిపారు. తగినంత బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలని, జాతర సమయంలోనే కాకుండా అనంతరం కూడా శుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. వసతులు, విద్యుత్, త్రాగునీటి ఏర్పాట్లుజాతరలో ఉన్న 30 టాయిలెట్ బ్లాకులను రన్నింగ్ వాటర్‌తో అందుబాటులో ఉంచాలని, నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. రవాణా, భద్రత, వైద్య సేవలుభక్తుల రద్దీ దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీ మార్గాల్లో అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. దేవాలయంలో క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను నియమించాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి శిబిరంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రెండు 108 అంబులెన్సులు, ఫైర్ ఇంజన్‌ను అవసరమైన పరికరాలు,



సిబ్బందితో సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కంట్రోల్ రూమ్, సైన్ బోర్డులుట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, పటిష్ట బందోబస్తు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. భక్తులకు దారి సూచించేందుకు ఎంట్రీ, ఎగ్జిట్ సైన్ బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. తప్పిపోయిన భక్తుల కోసం అన్ని శాఖలతో కలిసి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర ఏర్పాట్ల నిమిత్తం కలెక్టరేట్ తరపున రూ. 10 లక్షల చెక్కును ఆలయ ఈఓకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆలయ ఈఓ కె. వేణుగోపాల్, విద్యుత్ శాఖ డీఈతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు ఫిబ్రవరి 3 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించినట్లు తహసిల్దార్ పార్వతి తెలిపారు. మండలంలోని పెద్ద కొండామరి, గడ్డం వారి పల్లి పంచాయతీలలో పలు ప్రాంతాలలో సోలార్ ప్లాంట్ కోసం స్థలాన్ని పరిశీలించినట్లు ఆమె తెలిపారు. ఇలాంటి కోసం 10 నుంచి 15 ఎకరాల విస్తీర్ణం కోసం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంగ్లీషు చదవడంలో దూసుకెళ్తున్న ప్రభుత్వ పాఠశాలలు 'ఎవ్రీ చైల్డ్ రీడ్స్'తో విద్యా విప్లవం

**• విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, ఫిబ్రవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ చదవడంఅర్థం చేసుకునే సామర్థ్యం తప్పనిసరిగా కల్పించాలనే సంకల్పంతో అమలు చేస్తున్న 'ఎవ్రీ చైల్డ్ రీడ్స్' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పటిష్టంగా ముందుకు తీసుకెళ్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు చదవడం ప్రాథమిక ఆయుధమని స్పష్టం చేస్తూ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యా బోధనను పరిశీలించారు. మూడో, నాలుగో తరగతుల విద్యార్థులతో మమేకమై, రైమ్స్, ఇంగ్లీష్ అక్షరాలు, పదాలు, పద్యాల ఉచ్చారణ, అర్థం గ్రహించే సామర్థ్యాన్ని స్వయంగా పరీక్షించారు. ఫోనెటిక్ సౌండ్స్ ఆధారంగా పదాలను గుర్తించే విధానంపై విద్యార్థుల స్పందనను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతే ప్రాధాన్యంపాఠశాల ఆవరణలోని కిచెన్‌ను సందర్శించిన కలెక్టర్, వండిన అన్నం, కూరలు పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం కోడిగుడ్డు, కూరలు అందుతున్నాయా? భోజనం రుచిగా ఉందా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్



స్వయంగా మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు పౌష్టికాహారం అందడం చాలా ముఖ్యమని, సన్నబియ్యం వినియోగం, గ్యాస్ సిలిండర్లతో వంటలు చేయడం తప్పనిసరిగా పాటించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థి చదవగలగాలి అదే లక్ష్యంఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. చదవడం, చదివిన దాన్ని అర్థం చేసుకోవడం విద్యార్థి జీవితాంతం ఉపయోగపడే నైపుణ్యమని పేర్కొన్నారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజూ కనీసం గంట సమయం రీడింగ్ స్కిల్స్ అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించిన బుక్‌లెట్‌ను ఉపాధ్యాయులు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. యాప్‌తో పర్యవేక్షణ ప్రతి బుధవారం అప్‌డేట్ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక యాప్‌ను రూపొందించి, యూ.డి.ఐ.ఎస్.తో అనుసంధానం



చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి బుధవారం విద్యార్థుల రీడింగ్ స్థాయిని అక్షరాలు, పదాలు, వాక్యాల రూపంలో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకుంటాడని ధీమా వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో సంప్రదింపులు విద్యార్థుల సంఖ్య పెంపుప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలని సూచించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న కోడిగుడ్డు, పోషకాహారం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేష్‌బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్‌రావు, రమేష్, శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీలో బరిలో నిలిచిన 63 మంది అభ్యర్థులు

**తొర్రూర్ ప్రతినిధి ఫిబ్రవరి 3(పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఈనెల లో జరగనున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీలో మూడు ప్రధాన పార్టీలలో హోరాహోరి పోటీ నెలకొని ఉన్నది. వీధివీధిన ప్రచారం చేస్తూ గడపగడపకి అన్ని పార్టీలు తమ పార్టీని నిలబడిన అభ్యర్థికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం కొనసాగిస్తున్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులు ఉండగా నిలిచిన అభ్యర్థులు పార్టీల వారీగా 63 మంది పోటీ చేస్తున్న వారిలో ఉన్నారు. పార్టీల వారీగా కాంగ్రెస్ పార్టీ 16 మంది అభ్యర్థులు, టిఆర్ఎస్ 16 మంది అభ్యర్థులు, బిజెపి 16 మంది అభ్యర్థులు, బీఎస్పీ 03, సిపిఎం 04, సిపిఐ 0, జనసేన 03, స్వతంత్ర అభ్యర్థులు 05 పోటీ చేస్తున్న పార్టీల నుండి ప్రచారం కొనసాగిస్తున్నారు. గెలుపు ఎవరిని వరిస్తుందో కానీ మూడు ప్రధాన పార్టీలు హోరాహోరీ గెలుపు కోసం ఆరాటం చేస్తున్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో 16 వార్డులకు బరిలో నిలిచిన అభ్యర్థులు 63 మంది. పార్టీల వారిగా ... కాంగ్రెస్-16 మందిసీపీఐ-0సీపీఎం- 04బీ ఆర్ ఎస్-16 మందిబీజేపీ -16 మందిబీఎస్పీ -03జనసేన -03 ఇండిపెండెంట్ 05

# 12వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా చప్పిడి గోవిందరావు గెలుపు తథ్యం: మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 12వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా చప్పిడి గోవిందరావు గెలుపు తథ్యం అని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా చప్పిడి గోవిందరావు మంగళవారం జోనల్ కార్యాలయం చిన్న వెంకటగిరి వద్ద ఎన్నికల అధికారులకు బిఫారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ-అభివృద్ధి పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని, అదే తన విజయానికి ప్రధాన బలం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని, గెలుపొందిన వెంటనే డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం 12వ డివిజన్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి చప్పిడి గోవిందరావుకు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలకు లభిస్తున్న సంక్షేమ ఫలితాలే ఈ ఎన్నికల్లో స్పష్టమైన విజయాన్ని అందిస్తాయని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# అప్పుడు అరాచకం.. ఇప్పుడు ఆరాటం!



**- నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాదే**

**- గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి పొంగులేటి నిప్పులు**

**- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం**





**ఏదులాపురం ప్రతినిధి ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** "అధికారంలో ఉన్న పదేళ్లు నిరుపేదల ఇళ్ల స్థలాల గురించి పట్టించుకోకుండా అరాచకంగా వ్యవహరించిన వారు... నేడు ఎన్నికలు రాగానే ఓట్ల కోసం ఆరాటపడుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 12, 13 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఆయన పాల్గొని విపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. గత పాలకులు పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేశారని, ఆనాడు అర్హులైన వారికి స్థలాలు ఇవ్వకుండా వంచించారని ఆయన మండిపడ్డారు. **సొంతింటి కలను నెరవేరుస్తాం** ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి పొంగులేటి ప్రజలకు కీలక భరోసా ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని కూడా నేనేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, వాటిలో ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టించి ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఏప్రిల్ నుంచి వరుస విడతల్లో ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చే వరకు విశ్రమించనని హామీ ఇచ్చారు. **సంక్షేమ పథకాలతో పేదల చెంతకు** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి వివరించారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైన్ల పనులను వేసవి లోపే పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో దీవించినట్టే, ఏదులాపురం మున్సిపాలిటీ బరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు.

# రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే..

**• ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం**

**గంగాధర ఫిబ్రవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే నిదర్శనం.భూమాఫీయాకు పాల్పడిన వారు బిజెపి బిఆర్ఎస్ పార్టీల నుండి మళ్ళీ బరిలోకి దిగుతున్నారు.దొంగలు ఎక్కడున్న దొంగలే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.బిజెపి బీఆర్ఎస్ రెండు కలిసి కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మేయర్ స్థానం గెలవకుండా కుట్ర చేస్తున్నారు. ఈనెల 5న చొప్పదండి నియోజకవర్గం లోని గుమ్లాపూర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బహిరంగ సభ హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముగ్గురు మంత్రులు.చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం.చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గారితో పాటు పలువురు నేతలతో కలిసి నేడు నగరంలోని వి- పార్క్ హోటల్ లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం గారు మాట్లాడుతూఈనెల 11న జరగనున్న మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచారంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ నెల 5వ తారీఖున ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరుకానున్నారు.చొప్పదండి లోని గుమ్లాపూర్ గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించనున్నాము.పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించే అవకాశం ఉంది.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో గత రెండు సంవత్సరాల నుండి మేము చేసిన అభివృద్ధి, సంక్షేమం మరియు రానున్న మూడు సంవత్సరాల్లో చేయనున్న అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా ప్రజలతో సమావేశం కావడానికి నిర్ణయించుకున్నారు.ఈ సమావేశానికి మన జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ జిల్లాకు సంబంధించినటువంటి అందరూ శాసనసభ్యులు కార్పొరేషన్ చైర్మన్లు లైబ్రరీ చైర్మన్లు మార్కెట్ చైర్మన్ లు వివిధ హోదాల్లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అందరూ కూడా హాజరు కాబోతున్నారు.ముఖ్యంగా కరీంనగర్ జిల్లాకు సంబంధించి కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి మున్సిపాలిటీ, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయబోతున్నాం. ఏ సర్వే చూసినా జిల్లా ప్రజలు ఇవ్వనున్నారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రానుంది. రాష్ట్రంలో కూడా ఇదే విజయ పరంపర కొనసాగుతుంది. 2023 శాసనసభ ఎన్నికల అప్పుడు ఆనాడు బిఆర్ఎస్ ను గద్దెదింపి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టిన నాటినుండి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కొనసాగుతుంది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సున్నా కు పరిమిత మయ్యింది, 2023 ఎన్నికల అప్పుడు ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు ప్రతిపక్ష పాత్ర వశించలేనటువంటి అసమర్ధ స్థితిలో బిఆర్ఎస్ నాయకత్వం ఉంది, అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మేము పెద్ద ఎత్తున



విజయం సాధించాము.మేము గెలిచామని సర్వేలన్నీ మాకులంగా ఉన్నాయని మైండ్ గేమ్ ఆడిన న హరీష్ రావు విఫలమయ్యారు.రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు.అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే నిదర్శనం 2023 డిసెంబర్ నుండి మా విజయ పరంపర కొనసాగుతుంది.ఎవరెన్ని కుట్రలు చేసినా ఎవరెన్ని డ్రామాలు చేసినా ఎవరెన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది.అందరికీ మాయొక్క విజ్ఞప్తి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీలో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు, ఆశించడం తప్పు కాదు నాయకత్వం కోరుకోవడం, పోటీ చేయాలనుకోవడం తప్పు కాదు కానీ పార్టీ ఒకసారి అభ్యర్థులను నిర్ణయించిన తర్వాత ఎవరైనా ఇండిపెండెంట్ ఉంటే వారందరూ ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎవరికైతే అధికారికంగా బీఫామ్ ఇస్తుందో వాళ్లందరికీ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము, ఈ మూడు సంవత్సరలతో పాటు మరో ఐదేళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి ఉండబోతుంది.ఏమి చేయని కేసీఆర్ 9 ఏళ్ళు ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు, రైతులకు రుణమాఫీ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సన్న బియ్యం రేషన్ కార్డులు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా మరోసారి అధికారంలోకి వస్తుంది.భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలుస్తుంది.రానున్న భవిష్యత్తు ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొన్నటికంటే అధిక స్థానాలు గెలుచుకొని మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటుంది. కొంతమందికి ఏదైనా సందర్భంలో అవకాశం రాకపోతే వారందరూ నిరాశ పడకుండా పార్టీ మనందరిదిగా భావించి పార్టీ ఉంటేనే తెలంగాణ ప్రజలకు గాని ప్రజలకు కానీ మేలు కలుగుతుందని భావించి ఉదారణతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిస్తున్నాను.బిజెపి బీఆర్ఎస్ రెండు కలిసి కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మేయర్ స్థానం గెలవకుండా కుట్ర చేస్తున్నారు.ఒక రహస్యమైత్రితో అభ్యర్థులను బరిలో నిలిపి కాంగ్రెస్ పార్టీకి సీట్లు రాకుండా ప్రయత్నం చేస్తున్నారు.మొన్నటి వరకు కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో పేదవారు స్థలం కొనుక్కుంటే దానికి రక్షణ లేని పరిస్థితి. ఆ విధంగా భూమాఫీయాకు పాల్పడిన వారిని ఎంతోమందిని అరెస్టు చేసిన సంగతి అందరికీ తెలుసు అలాంటివారు బిజెపి బి ఆర్ ఎస్ పార్టీల నుండి మళ్ళీ బరిలోకి దిగుతున్నారు.దొంగలు ఎక్కడున్న దొంగలే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఒకసారి బిజెపికి, ఓసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. కరీంనగర్ కార్పొరేషన్ ఒక సేఫ్ సిటీ, ఒక సెక్యూరిటీ సిటీ గా ఉండాలంటే కరీంనగర్ తో పాటు మిగతా మున్సిపాలిటీలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నాము.

## సన్‌షైన్ స్కూల్ పెగడపల్లి విద్యార్థుల చేనేత మొగ్గం సందర్శన







**పెద్దపల్లి ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూన్యూస్):** సన్‌షైన్ స్కూల్, పెగడపల్లి విద్యార్థులు శ్రీరాంపూర్‌లో చేనేత కార్మికులు గోలి రమణయ్య గారి ఆధ్వర్యంలో నడుస్తున్న చేనేత మొగ్గాన్ని విద్యా విహారయాత్రగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతిపనితో వస్త్రాలు ఎలా తయారు చేయబడుతాయో ప్రత్యక్షంగా చూశారు. హ్యాండ్లూమ్‌పై కార్మికులు ఎంతో నైపుణ్యంతో, శ్రమతో పనిచేసే విధానాన్ని వారు ఆసక్తిగా పరిశీలించారు.విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా సన్‌షైన్ స్కూల్, పెగడపల్లి పనిచేస్తూ, తరగతి గదుల్లో పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి ప్రాయోగిక, అనుభవాత్మక విద్యా కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇస్తోంది. ఇటువంటి విద్యా విహారయాత్రల ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం, సమాజంపై అవగాహన పెంపొందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడుతోంది. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు అక్కడ పనిచేసే చేనేత కార్మికులతో మాట్లాడి, వారి దైనందిన జీవితం, కష్టాలు మరియు శ్రమ గురించి తెలుసుకున్నారు.ఈ సందర్శన ద్వారా చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను, భారతదేశ సంప్రదాయ కళల విలువను విద్యార్థులు మరింతగా అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ విద్యార్థులతో మాట్లాడుతూ, చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ హ్యాండ్లూమ్ వస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలా చేయడం ద్వారా మన సంప్రదాయాలను కాపాడడంతో పాటు అనేక కుటుంబాల జీవనోపాధికి సహకరించినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ విద్యా పర్యటన విద్యార్థులకు జ్ఞానవంతంగా, ప్రేరణాత్మకంగా ఉండి వారి సర్వతోముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడింది. ఈ పర్యటనలో గోలి శ్రీకాంత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు

**• అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ**



**ఉప్పల్ ఫిబ్రవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, సమాజాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలులో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా తీసుకెళ్లడంలో మీడియా మిత్రుల సహకారం అవసరమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా హిత కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కుమార్ యాదవ్, కీర్తి సంతోష్ రాజ్, నాగరాజు, ప్రశాంత్, సురేష్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## రాజకీయం కొత్త కావచ్చు... సేవ మాత్రం కొత్త కాదు

## నాయకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా...







**యువ నాయకుడిని ఆశీర్వదించండి**

**నాకు అవకాశం కల్పించిన సిపిఎం పార్టీకి రుణపడి ఉంటా...**

**- సిపిఎం పార్టీ అభ్యర్థి ధరావత్ శ్రీకాంత్**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజకీయాల్లో కొత్తవాడినైనా, ప్రజాసేవలో అనుభవం ఉన్న వ్యక్తినని ఏదులాపురం మున్సిపాలిటీ 24వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి ధరావత్ శ్రీకాంత్ అన్నారు. ప్రజల మధ్యే పెరిగి, ప్రజల సమస్యలతోనే రాజకీయాల్లోకి వచ్చిన తాను, వార్డు అభివృద్ధినే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నాయకుడిగా కాదుడ సేవకుడిగా ప్రజల కోసం పనిచేయాలన్నదే నా ఆశయం. రాజకీయాలు పదవుల కోసం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఉపయోగపడాలి" అని అన్నారు. వార్డులో త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.యువత ఆశయాలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 24వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిగా, చిన్న సమస్యకైనా వెంటనే స్పందించే విధంగా తన కార్యాచరణ ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లో యువత పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని, సేవా భావంతో ముందుకు వచ్చే యువ నాయకులకు ప్రజల మద్దతు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు., "నాపై నమ్మకం ఉంచి, ఒక యువ నాయకుడికి అవకాశం ఇవ్వండి. మీ ఆశీర్వాదంతో సేవా రాజకీయాలకు నాంది పలికి, 24వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా" అంటూ వార్డు ప్రజలను కోరారు. నాకు ఈ యొక్క అవకాశాన్ని కల్పించిన సిపిఎం పార్టీకి రుణపడి ఉంటానాని ఆయన అన్నారు. యొక్క కార్యక్రమంలో వార్డు ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకాంత్ కు మద్దతు పలికారు.

## చట్టాలకు వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించవద్దు: ఎరుకల మహేందర్ గౌడ్

**• ఆర్టీఐ రక్ష ఉమెన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం**



**హైదరాబాద్ ఫిబ్రవరి 03(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టీఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్టీఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గుండ్ల నిఖిల్ రెడ్డి సహకారంతో చిక్కడపల్లి ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్టీఐ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకుంటున్న 150 మంది పిల్లలకు పుస్తకాలు పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరకల మహేందర్ గౌడ్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థినిలు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, మనకు చదువు నేర్పించిన గురువులను మన తల్లిదండ్రులని ఎలా అయితే పూజిస్తామో గౌరవిస్తామో మనకు చదువు చెప్పిన గురువులను అలాగే గౌరవించాలని తెలిపారు. తమ సంస్థ ముఖ్య ఉద్దేశం ఆర్టిఐ సమాచార హక్కు చట్టం (2005) ప్రతి సామాన్యుడి హక్కుకు ప్రతి ఒక్కరూ ప్రశ్నించే గుణం రావాలని, తమ హక్కులను తెలుసుకోవాల్సిందిగా కోరారు.ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంతోమందికి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ జరిగిందని, చలికాలంలో రోడ్డుపై ఉండే పేదవారికి దుప్పట్లు పంపిణీ చేపడుతున్నామని, ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఇలాంటివే కాకుండా పేదవారికి తమ వంతు సహాయంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న ట్టు మహేందర్ గౌడ్ తెలిపారు.ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సదా శివుడి చేతుల మీదుగా ఆర్టీఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ కాలమానమును ఆవిష్కరించారు.ఆర్టీఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# 22వ వార్డు అభివృద్ధే నా లక్ష్యం ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతా...

**● అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం: బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడ సంజీవరెడ్డి**





**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడ సంజీవరెడ్డి తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో విజయబాటలో ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడమే తన ప్రాధాన్యత అని అన్నారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని పేర్కొన్నారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "నన్ను ఆశీర్వదిస్తే నాయకుడిగా కాదు, సేవకుడిగా పనిచేస్తాను. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 22వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాను" అని గూడ సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు బొట్టు పెట్టి అభ్యర్థిని ఆశీర్వదించగా, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన మద్దతు తెలిపారు. విజయమే లక్ష్యంగా ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతున్నామని, బొట్టు పెట్టి దీవించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# 22వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి సోము వెంకటేశ్వర్ రెడ్డి విస్తృత ప్రచారం



**● మంత్రి పొంగులేటి సహకారంతో వార్డును సర్వతోముఖాభివృద్ధి చేస్తా**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము వెంకటేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాల ద్వారా ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసు కుంటున్నారు. వార్డు ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ, వారి అవసరాలను తన ఎన్నికల హామీలుగా మార్చుకుంటున్నట్లు తెలిపారు. ప్రచారంలో భాగంగా సోము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 22వ వార్డుకు అవసరమైన నిధులు తీసుకువచ్చి, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని చెప్పారు. ఇప్పటివరకు నిర్లక్ష్యం చేసిన సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రచారానికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని సోము వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. తనను గెలిపిస్తే నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తూ, ప్రతి సమస్యను ప్రజలతో కలిసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, 22వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించాలని సోము వెంకటేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు.

# బీజేపీలో ప్రతిజ్ఞా పర్వం: గెలిచిన తరువాత పార్టీ వీడను...

**- బీజేపీలోనే ఉంటా....కరీంనగర్ ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తా.**

**- బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులతో ప్రతిజ చేయిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్...**




**కరీంనగర్,ఫిబ్రవరి03(పిసిడబ్ల్యూ న్యూస్):** అయారాం గయారాం సంస్కృతితో రాజకీయాలు కంపుకొడుతున్న ఈ తరుణంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులతో గత రెండ్రోజులుగా వినూత్న రీతిలో ప్రతిజ చేయిస్తున్నారు. గెలిచిన తరువాత పార్టీని వీడబోనని, పార్టీకి అంకిత భావంతో పనిచేస్తానని, కరీంనగర్ అభివృద్ధితోపాటు దేశం కోసం, సమాజం కోసం పనిచేస్తానని ప్రతిజ చేయిస్తు న్నారు. తొలిరోజు తొలిరోజు కిసాన్ నగర్, కాపువాడ మారుతీనగర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో 5 డివిజన్ల బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ చేయించిన బండి సంజయ్... ఈరోజు కోతిరాంపూర్ చౌరస్తా, పాత లేబర్ అడ్డా వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో... 9, 39. 40, 62, 63, 64 డివిజన్లలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ చేయించడం గమనార్హం. ఏమని ప్రతిజ చేయించారంటే అనే నేను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానని, దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం పనిచేస్తానని, గెలిచిన తరువాత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతానే తప్ప ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని, నిరంతరం పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీతో అంకిత భావంతో పనిచేస్తానని దైవ సాక్షిగా, నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేస్తున్నా.

# టియుడబ్ల్యూజే 2026 మీడియా డైరీని ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్...



**కరీంనగర్, ఫిబ్రవరి03(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర డైరీని మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం తన కార్యాలయంలో డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర వహిస్తుందని సమాజ హితానికి జర్నలిస్టులు నిబద్ధతొ పనిచేయాలని సూచించారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్రను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీడియాకు సహకరిస్తుందని, శాంతి భద్రత పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం అవసరమని అన్నారు. మంచి సమాచారంతో మీడియా డైరీని ముద్రించిన టియుడబ్ల్యూజే నాయకులను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, కోశాధికారి గాజుల వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి ఊరడి రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎలిగేటి శ్రీనివాస్,కంకణాల రఘు,రేగుల నర్సింగం జి కేశవరెడ్డి,ఎండీ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు పథకాలపై కళాజాత



**హన్మకొండ,ఫిబ్రవరి03(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ముచ్చర్ల గ్రామ తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ గాదె మధు అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండలంలోని సుదన్ పల్లి, నాగారం, ముచర్ల గ్రామాల లో ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నాబార్డ్ వారి ఆర్థిక అక్షరాస్యత నిధుల సహకారంతో ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ పర్య వేక్షణ లో జాగృతి ఫౌండేషన్ విజయవాడకు చెందిన వీర్నాల కృష్ణ కళాజాత బృందం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గాదె మధు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ. 20/- చెల్లిస్తే రూ. 2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.436/- చెల్లిస్తే జీవిత బీమా 2లక్షలు వర్తిస్తుందని, జంధన్ ఖాతా ద్వారా జీరో అకౌంట్ ఉచితంగా తెరవబడునని తెలిపారు. చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పై చదువులకై ఎడ్యుకేషన్ లోన్లు, కార్ లోను, బైక్ లోన్, అగ్రికల్చరల్ లోన్ తీసుకున్న వారు సకాలంలో రెన్యువల్ చేయించుకున్నట్లయితే కేంద్రం నుండి 4శాతం రాయికి లభిస్తుందని తెలిపారు. దీని వల్ల పావలా వడ్డీకే రుణాలు పొందే అవకాశం ఉంటుందని ఏ లోనైనా అతి తక్కువ సమయంలోనే చెల్లింపు విధానాన్ని మనకి అందు బాటులో బ్యాంకు మిత్ర ద్వారా బ్యాంకు సేవలు సకాలంలో జరుగుతుందని కళాజాత ద్వారా ప్రజల్లో అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో టీజీబీ మేనేజర్ గాదె మధు, ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్, వివోఏలు మణింద్ర, ఉమ, బ్యాంకు మిత్రలు సునీత, శ్యామ్, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 12వ డివిజన్‌ను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

**● బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మొర్రిమేకలా సత్యనారాయణ**

**● ఇంటింటా బిఆర్ఎస్ విస్తృత ప్రచారం**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 12వ డివిజన్ ను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ అభ్యర్థి మొర్రిమేకలా సత్యనారాయణ ధీమా వ్యక్తంచేశారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12వ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మొర్రిమేకలా సత్యనారాయణ సోమవారం చిన్న వెంకటగిరి జోనల్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి బీ-ఫారం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతును ప్రకటించారు. బీ-ఫారం సమర్పణ అనంతరం మొర్రిమేకలా సత్యనారాయణ డివిజన్ పరిధిలోని గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలుసుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. గతంలో మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 7వ డివిజన్‌లో బిఆర్ఎస్‌దే గెలుపు

**● ధీమా వ్యక్తం చేసిన అభ్యర్థి బోల్లం నాగయ్య**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సిపిఎం, టిడిపి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిగా 7వ డివిజన్ లో నా గెలుపు తథ్యం అని బొల్లం నాగయ్య ధీమా వ్యక్తం చేశారు. ఏదులా పురం 7వ డివిజన్లో సిపిఎం టిడిపి కార్యకర్తలు, నాయ కులతో తన బిఆర్ఎస్ సైన్యంతో బొల్లం నాగయ్య మంగ ళవారం ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. బొల్లం నాగయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం సాధించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల గుండెల్లో ఎప్పటికీ స్థిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న ఆరు గ్యారెంటీలు అడుగంటి పోయాయని, ప్రజలు మరలా బిఆర్ఎస్ అధికారాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయిందని తన గెలుపు తథ్యమని జోస్యం చెప్పారు. 7వ డివిజన్ లోని ఓటర్లు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి తనకు సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రేమ్ జయంతి సందర్భంగా లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**హన్మకొండ, ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రేటర్ పరిధిలోని 55 డివిజన్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు (దివంగత) సంగాల ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు పెండ్యాల వీనస్ ఆధ్వర్యం లో భీమారం ఇందిరాగాంధీ విగ్రహం వద్ద (పార్టీ లకు అతీతంగా) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు హాజరై ప్రేమ్ కుమార్ జన్మదిన కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు భీమారం వాసులతో కలిసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో భీమారం పలి వేల్పుల రోడ్డులో గల లార్డు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమా నగర్ పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తాటికొండ జోసెఫ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర సారంగపాణి, మచ్చా వెంకటస్వామి, భీమారం కాంగ్రెస్ అధ్యక్షులు డైని, డివిజన్ కాంగ్రెస్ నాయకులు సంగాల పరమేష్, సంగాల చిట్టిబాబు, ప్రెసిడెంట్ సంగాల రవి, పంతులు సంగాల బాబు, రేణికుంట్ల సురేష్, నమిండ్ల అరుణ్, మాదిగ కుల సంఘ అధ్యక్షులు సంగాల కోటేశ్వర్, కొండపలకల భాస్కర్, బొక్క కిరణ్, సంగాల వీనస్, ఇమ్మడి కొమరయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కావటి సంపత్, తోట రమేష్, సంగాల రాజేష్, అనురూప్, కిషోర్, జక్కుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం త్యాగం చేసిన కరణ్ సింగ్ చావారియా ఆదర్శప్రాయం: బండ శ్రీకాంత్






**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 03(పిసిడబ్ల్యూ న్యూస్):** గత 15 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రతి ఉద్యమం, ప్రతి కార్యక్రమంలో ముందుండే కరణ్ సింగ్ చావారియా పార్టీకి ఒక బలమైన స్తంభమని 66వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి బండ శ్రీకాంత్ కొనియాడారు.ఈసారి కార్పొరేటర్ టికెట్ దక్కకపోయినా, ఎలాంటి అసంతృప్తికి లోనుకాకుండా, పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి తన నామినేషన్‌ను ఉపసంహరించుకుని అధికారిక అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఆయన పార్టీ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. వ్యక్తిగత ఆశలను పక్కనబెట్టి, పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయడం నిజమైన కార్యకర్త లక్షణమని పేర్కొన్నారు. ఇలాంటి నాయకుల వల్లే బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో మరింత విశ్వాసాన్ని సంపాదించుకుంటోందని అన్నారు.కరణ్ సింగ్ చేసిన త్యాగం, సహకారం పార్టీ విజయానికి కీలకమని పేర్కొంటూ, ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని బండ శ్రీకాంత్ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజాస్వామ్యమా..? రౌడీ రాజ్యమా..?

**- ఓటమి భయంతోనే కిడ్నాప్ పర్వం?**

**- టైం దాటాక అభ్యర్థి మాయం.. ఇది ప్రజాస్వామ్య ఖూనీ కాదా?**

**- కూటమి కుట్రలు సాగవు.. ఆ అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించాలి.**

**- నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బీజేపీ అభ్యర్థి కిడ్నాప్..?**

**- కాంగ్రెస్, కమ్యూనిస్ట్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజం**



**ఖమ్మం, ఏదులాపురం, ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఓటమి భయంతో ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కిడ్నాప్ రాజకీయాలకు తెరలేపాయని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన అత్యవసర మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్, తోక పార్టీలైన కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై బీజేపీని ఎదుర్కోలేక నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో భారతీయ జనతా పార్టీ తరఫున నిలబడిన అభ్యర్థిని, నామినేషన్ల ఉపసంహరణ గడువు (మధ్యాహ్నం 3 గంటలు) ముగిసిన తర్వాత ప్రత్యర్థి పార్టీల నాయకులు బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని నెల్లూరి ఆరోపించారు. మా నాయకుల సమక్షంలో ఉన్న అభ్యర్థిని టైం దాటిన తర్వాత ఎత్తుకెళ్లడమేమిటని ఆరోపిస్తూ రౌడీ రాజ్యానికి నిదర్శనమన్నారు. కుటుంబ సభ్యులను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి విత్ డ్రా చేయించుకోవాలని చూడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. **ధైర్యం ఉంటే ప్రజల్లో తేల్చుకోండి..** ప్రజాస్వామ్యయుతంగా ప్రజల దగ్గరికి వెళ్లి, వారి ఆశీర్వాదంతో గెలవాలి తప్ప.. ఇలా అభ్యర్థులను కిడ్నాప్ చేసి కాదు,“ అని నెల్లూరి సవాల్ విసిరారు. నైతికంగా బీజేపీ ఇక్కడ గెలిచిందని, అభ్యర్థులను మాయం చేసినంత మాత్రాన ప్రజాభిమానాన్ని మాయం చేయలేరని స్పష్టం చేశారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే బీజేపీ కార్యకర్తలు ఇటువంటి బెదిరింపులకు లొంగరని హెచ్చరించారు.**ఎన్నికల సంఘానికి ఫిర్యాదు..!** ఈ ఘటనపై పోలీసులకు, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నాప్ కు పాల్పడిన పార్టీ అభ్యర్థిని తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును, పోటీ చేసే హక్కును కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని, దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ అభ్యర్థులు గెలుస్తున్నారనే భయంతోనే కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ లు ఇలాంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని, రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నున్న రవికుమార్ అధికారం చేతిలో ఉందని విర్రవీగితే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఇలాంటి గూండాయిజాన్ని ఖమ్మం ప్రజలు సహించరని ఆయన హెచ్చరించారు. అభ్యర్థులను మాయం చేయగలరేమో గానీ, ఓటర్ల మనసులో ఉన్న బీజేపీని తొలగించ లేరన్నారు. కిడ్నాప్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, అక్రమాలకు పాల్పడిన అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించే వరకు ఎన్నికల సంఘం వద్ద, న్యాయస్థానాల్లో పోరాటం చేస్తామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ సరికొండ విద్యాసాగర్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నున్నా రవికుమార్, ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల కన్వీనర్ నగరికంటి వీరభద్రం, కో-కన్వీనర్లు రవి రాథోడ్, రజిని రెడ్డి, జిల్లా కోశాధికారి కొనతం లక్ష్మీనారాయణ, ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు కోటమ్మర్ది సుదర్శన్, సాగర్, శాసనాల సాయిరాం, ధాన్య నాయక్, నున్నా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ - కాంగ్రెస్ అభ్యర్థులకు..

**● చొప్పదండికి తరలిరావాలి: అంజన్ కుమార్ పిలుపు...**

**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 03(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 5న చొప్పదండి నియోజకవర్గం గుమ్లాపూర్ గ్రామంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కోరారు.ఈ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ఈ సభ ప్రారంభం కానుందని పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తమ తమ డివిజన్‌ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించి, సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ బహిరంగ సభ ద్వారా పార్టీ బలాన్ని చాటే అవకాశం ఉందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, సమిష్టి ప్రయత్నాలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాల్సిన అవసరం ఉందని అంజన్ కుమార్ పిలుపునిచ్చారు.

# ఈనెల 12న సార్వత్రిక సమ్మె కార్మికుల ప్రతిఘటనకు పిలుపు

**లేబర్ కోడ్లు కార్మికుల గొంతు నులిమే చట్టాలు**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. రాజు ఘాటైన హెచ్చరిక**



**షాద్ నగర్,ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశ సంపదను సృష్టించే కార్మికులపై మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం చట్టబద్ధమైన దోపిడీకి తెరలేపిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. రాజు మండిపడ్డారు. కార్మికుల రక్తం, చెమటను పీల్చే ఉద్దేశంతోనే లేబర్ కోడ్లను తీసుకువచ్చారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కార్మికుల ఉద్యోగ భద్రతను పూర్తిగా నిర్వీర్యం చేసి, యజమానుల ఇష్టారాజ్యానికి అధికార ముద్ర వేయడమే లేబర్ కోడ్ల అసలు లక్ష్యమని స్పష్టం చేశారు. జీతాల పెంపు, పని గంటల పరిమితి, కనీస హక్కుల రక్షణ అన్నింటినీ సమాధి చేసే చట్టాలివని తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈనెల 12వ తేదీన లేబర్ కోడ్ల రద్దు కోసం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను చారిత్రకంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫరూక్‌నగర్ మండలం చించోడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి స్రవంతికి సమ్మె నోటీసును అందజేశారు.ఆశ వర్కర్లు పోరాటానికి సమరశంఖం పూరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్మికులు ప్రాణాలు అర్పించి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే కార్మికుడు భవిష్యత్తుపై హక్కును కోల్పోతాడని, యజమాని దయదాక్షిణ్యాలపై బతకాల్సిన దుస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.ఈ చట్టాలు పెద్ద కార్పొరేట్ శక్తులకు వరంగా, కార్మిక వర్గానికి శాపంగా మారాయని, దీని వల్ల ప్రజల కొనుగోలు శక్తి క్షీణించి దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని తెలిపారు. రాజకీయ నాయకులు వ్యాపారాలకు కాపలాదారులుగా మారినప్పుడే ఇలాంటి కార్మిక వ్యతిరేక చట్టాలు పుట్టుకొస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.లేబర్ కోడ్లను తక్షణమే వెనక్కి తీసుకునే వరకు కార్మిక ఉద్యమం ఆగదని, అవసరమైతే సమ్మెలను మరింత ఉధృతం చేసి ప్రభుత్వాన్ని మోకరిల్లేలా చేస్తామని రాజు స్పష్టమైన హెచ్చరిక చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులంతా కదలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ...అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది కార్మికుల జీవితాలపై ప్రభుత్వం బాంబు వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను చెరిపివేయడం అంటే దేశ చరిత్రను అవమానపరచడమేనని అన్నారు.సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులంతా ఏకమై సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ నాయకులు రమాదేవి, జ్యోతి, సరిత, శారద, మాధవి, పద్మ, మంజుల పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సీఎం కప్ పాఠశాల స్థాయిలో క్రీడోత్సవాలు

**● విద్యోదయ పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జున్ రెడ్డి**

**నెక్కొండ ఫిబ్రవరి 03(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సీఎం కప్ ప్రోగ్రాంలో భాగంగా నెక్కొండ మండలంలోని విద్యోదయ హైస్కూల్లో క్రీడలు నిర్వహించడం జరిగింది .పాఠశాల స్థాయి లోని వివిధ క్రీడాంశాల్లో మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులలో ఉన్న క్రీడ నైపుణ్యాలను వెలికి తీయడం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన సీఎం కప్పు క్రిడోత్సవాల్లో భాగంగా కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలో క్రీడలు నిర్వహించి వారిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంది.ఈ క్రీడల ద్వారా పిల్లలలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందించడం కోసం ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాదికారి రవి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్, ఎమ్మార్వో రాజకుమార్, అన్ని పాఠశాల పిఈటిలు విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్లా నాగార్జున్ రెడ్డి, క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ ఆదేశాల మేరకు క్రాంతి హై స్కూల్ నుండి పి, సుమన్ సర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# నక్కల వెంకటేష్ గౌడ్‌కు బీఫామ్ అందజేత

**షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో 25వ వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారు**



**షాద్ నగర్,ఫిబ్రవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 25వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నక్కల వెంకటేష్ గౌడ్‌కు పార్టీ అధికారిక బీఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ నక్కల వెంకటేష్ గౌడ్‌కు బీఫామ్‌ను అందజేశారు.ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ...పార్టీ అభ్యర్థులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ఆకాంక్షించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీఫామ్ అందుకున్న అనంతరం నక్కల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... తనపై పార్టీ పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా 25వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తానని తెలిపారు.ప్రజల మద్దతుతో విజయం సాధించి,వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వాసులకు అందుబాటులో ఉండి కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి సంఘీభావం ప్రకటించారు.